
బొమ్మల కొలువును ప్రారంభిస్తున్న సింగరేణి సీఎండీ సతీమణి

## ఆకట్టుకున్న బొమ్మల కొలువు

గోదావరిఖని, ఫిబ్రవరి 8: సింగరేణి ఆర్జీ-1 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఇల్లందు క్లబ్‌లో చేపట్టిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. క్లబ్ అధ్యక్షురాలు చింతల లక్ష్మీశ్రీనివాస్ అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు. సింగరేణి సీఎండీ సతీమణి శారదా బలరాం, డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి కళ్యాణి శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బొమ్మల కొలువులో అయోధ్య శ్రీ రామ మందిర బాలరాముని నిర్మాణం, సంస్కృతీ సంప్రదాయం ఉట్టి పడేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. లేడీస్ క్లబ్ సభ్యుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ-2,3 జీఎంల సతీమణులు మాలతి సూర్యనారాయణ, అలవేణి సుధాకర్, విజయ వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని కేవీ రావు, పద్మ వెంకటేశ్వర్లు, సభ్యులు చిలక లక్ష్మీ, కవిత, రమ, తార, హేమలత, శ్రీవాణి, కల్యాణి తదితరులున్నారు.

## సింగరేణిలోనే ఓసీపీ-3 మెగా ప్రాజెక్టు

**ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ**

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 7 : సింగరేణిలోనే ఓసీపీ-3 అతి పెద్ద మెగా ప్రాజెక్టు అని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్య నారాయణ తెలిపారు. ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 కృషి భవన్‌లో మల్టీడిపార్టు మెంట్ కమిటీ గురువారం పర్యటించింది. సింగరేణి యాజమాన్యం ఓసీపీ -3ని మెగా ప్రాజెక్టుగా గుర్తించి అందుకు అనుగుణంగా ప్రాజెక్టులో భారీ యంత్రాలను ప్రవేశపెడుతున్నదని గుర్తు చేశారు. అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.

**ఓసీపీ-1 సీహెచ్‌పీలో**

ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1 సీహెచ్ పీలో మల్టీడిపార్ట్‌మెంట్ కమిటీ గురువారం పర్యటించింది. ఓసీపీ-1 ప్రాజెక్టు 2023-24 వార్షిక లక్ష్యాన్ని 55రోజులు ముందుగానే సాధించడం అభినందనీయని ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర్‌రావు అన్నారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, ప్రాజెక్టు అధికారి మధుసూదన్, కమిటీ సభ్యులు నర్సింహారావు, బచ్చ రవీందర్, రాజేంద్రప్రసాద్, మురళీకృష్ణ, వెంకట రామచంద్ర, రమేశ్, ఓసీపీ-1లో పీవో ఎన్ రాధాకృష్ణ, శ్రీనివాసులు, చంద్రశేఖర్, రవీందర్ రెడ్డి, ఆర్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు

గోదావరిఖని, ఫిబ్రవరి 8: సింగరేణిలో నూతనంగా చేరే డిపెండెంట్లకు యాజమాన్యం రాజకీయ జోక్యంతో హైదరాబాద్‌లో ఆర్డర్లు ఇవ్వడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని యూనియన్ ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ గానీ లేదా సర్వీస్‌లో వివిధ కారణాల వల్ల మరణించిన కార్మికుల వారసులకు డిపెండెంట్ స్కీం కింద కొన్ని దశాబ్దాలుగా యాజమాన్యం అపాయింట్మెంట్ ఆర్డర్లు ఏరియా జీఎం కార్యాలయాల్లో ఇచ్చే వారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అపాయింట్మెంట్ ఆర్డర్లు ప్రభుత్వం ద్వారా ఇప్పించే విధానం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి పోచం, రంగు శ్రీనివాస్, వెంకటరెడ్డి, సిర్ర మల్లికార్జున్, ఎంఏ గౌస్, రాజబాబు, బండారి శ్రీనివాస్, మల్లేశ్, రమేశ్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All
CHANGE OF NAME
★ I, GOLI DAVAIAH, S/o. Narayana, R/o. 9-5-72/1, Bhagavantharao Nagar, Vemulawada, Rajanna Sircilla, TS. Changed My Name as GOLI DEVAIAH, S/o. Narayana.
NT-311088
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# సమ్మక్క జాతరకు ముమ్మర ఏర్పాట్లు

ఓదెల. ఫిబ్రవరి 8: కొలనూర్ గుట్టల్లో ఈ నెల 21 నుంచి జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో పురాతన జాతరగా పేరొందిన ఇక్కడికి సింగరేణి కాలనీ, మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ మేరకు అధికారులు గురువారం జాతర జరిగే స్థలాన్ని పరిశీలించారు. తాగునీరు, విద్యుత్, రహదారి సౌకర్యాలపై దృష్టి సారించారు. అలాగే శాంతిభద్రతలపై పొత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ సమీక్షించారు. జాతర చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి, జాతర డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాట్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి. జాతర స్థలాన్ని ట్రాక్టర్లతో చదును చేశారు. విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. సీసీ కెమెరాలు అమర్చుతున్నారు.

**పెగడపల్లిలో జాతర పనులు ప్రారంభం**

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి8: పెగడపల్లిలో సమ్మక్క-సారలమ్మ జాతర పనులను గురువారం


కాల్వశ్రీరాంపూర్ : జాతర పనుల ప్రారంభోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు

ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రారంభించారు. గ్రామం నుంచి హుస్సేన్‌మియా వాగు ఒడ్డున జరిగే జాతర ప్రదేశానికి గల రహదారి పనులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సహాయంతో చేయిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ ఎంపీటీసీ సుముఖం నిర్మలా మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, కమిటీ సభ్యుడు ఆరెల్లి రమేశ్ ఉన్నారు.

## సర్కారు ఎన్నికల హామీని నెరవేర్చాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 8: కాంగ్రెస్ సర్కారు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. కంటి తుడుపుగా నెలకు రూ. వెయ్యి వేతనం పెంచడం విడ్డూరమన్నారు. గురువారం మార్కెట్ ఆవరణలో గ్రామీణ భారత్ బంద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలన్నారు. ఈ నెల 16న సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు వెంకటస్వామి, సాగర్, సతీశ్, మరియా, అన్వేష్, సుశీల, శంకర్, స్వప్న, దేవమ్మ, లింగయ్య ఉన్నారు.

## సమ్మెను జయప్రదం చేయండి

మంథని, ఫిబ్రవరి 8: ఈ నెల16న చేట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ కోరారు. మంథనిలో గురువాం సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామనే ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్లకొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, దామర సమ్మయ్య ,ఎడ్లపల్లి రాజయ్య, గాడి పెల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా తిరుపతిరెడ్డి

ధర్మారం, ఫిబ్రవరి8: కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా బొమ్మారెడ్డిపల్లికి మాజీ ఎంపీటీసీ గాగిరెడ్డి తిరుపతిరెడ్డి నియమితులైనారు. ఈ మేరకు ఆయనకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ గురువారం నియామక పత్రంను అందజేశారు. నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటరు తుది జాబితా విడుదల

పెద్దపల్లి, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ) : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల్లో మొత్తం 7,15,735 మంది ఓటర్లు ఉన్నారు.

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| రామగుండం | 1,10,255 | 1,09,970 | 26 | 2,20,251 |
| మంథని | 1,17,271 | 1,21,820 | 17 | 2,39,108 |
| పెద్దపల్లి | 1,26,404 | 1,29,965 | 7 | 2,56,376 |
| మొత్తం | 3,53,930 | 3,61,755 | 50 | 7,15,735 |

## ప్రతిమ వైద్యసేవలను వినియోగించుకోవాలి

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 8: కరీంనగర్ ప్రతిమ దవాఖాన అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ పెద్దవపల్లి కో ఆర్డినేటర్ నాగులమ ల్యాల శివకోటయ్య చారి అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో గురువారం దవాఖాన వైద్య సేవలకు సంబంధించిన ప్రచార పత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు బాలసాని లెనిన్, సతీష్, పవన్ తదితరులు ఉన్నారు.

# పల్లెల్లో పారిశుధ్య కార్యక్రమాలు

ధర్మారం,ఫిబ్రవరి8: మండలంలోని అన్ని పల్లెల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజూ డ్రైనేజీల్లో సిల్ట్, రోడ్లపై చెత్త తొలగింపు పనులు చేపట్టారు. న్యూ కొత్తపల్లిలో పారిశుధ్యంపై స్వశక్తి మహిళలకు గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో భీమ జయశీల అవగాహన కల్పించారు. ఇక్కడ జీపీ కార్యదర్శి సంపత్ ఉన్నారు.

**కొనసాగుతున్న పారిశుధ్య పనులు**

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 8: గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం సైడ్ డ్రైనేజీల్లో చెత్త తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గంగారం, లక్ష్మీపురంలో సైడ్ డ్రైనేజీ లో చెత్త తొలగించినట్లు ప్రత్యేకాధికారి, తహసీల్దార్ జాహెద్‌పాషా తెలిపారు.

# సమ్మెను విజయవంతం చేద్దాం

గోదావరిఖని, ఫిబ్రవరి 8: ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి కేంద్రానికి బుద్ధి చెప్పాలని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాస్ అన్నారు. ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు ఈ నరేశ్ అధ్యక్షతన గురువారం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. భవిష్యత్ ఉద్యమా ల ప్రణాళికలు రూపొందించుకొని నిర్ణయాలు తీసుకున్నారు. నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, నాగేశ్వరరావు, మల్లేశ్, జాఫర్, కిష్టయ్య, కొమురయ్య, మొండయ్య, సాంబ య్య, పాల్గొన్నారు.

# బ్లాస్టింగ్‌లపై డీజీఎంఎస్ విచారణ


7బీ కాలనీలో విచారణ చేపడుతున్న డీజీఎంఎస్

యైటింక్లయిన్ కాలనీ/కోల్‌సిటీ, ఫిబ్రవరి 8: సింగరేణి ఓసీపీ-3 ప్రాజెక్టులో బ్లాస్టింగ్‌లపై స్థానిక 7బీ కాలనీలో డీజీఎంఎస్ వెంకన్న గురువారం విచారణ చేపట్టారు. ఈ మేరకు ఆ కాలనీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఓసీపీ-3లో మోతాదుకు మించి బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని తెలిపారు. అదే సమయం వరకు డీజీఎంఎస్ ఆ కాలనీలో స్వయంగా తిరుగుతూ పరిశీలించారు. ఐతే విచారణ విషయం తెలుసుకొని సింగరేణి అధికారులు గురువారం బ్లాస్టింగ్‌లు చేపట్టలేదంటూ కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకవచ్చారు. ఫిర్యాదుదారు దినేశ్ మాట్లాడుతూ ఆర్‌వీఆర్ అనే ప్రైవేటు సంస్థ ఇష్టానుసారంగా భారీ వాహనాలతో దుమ్ము, ధూళి కాలనీలోని ఇండ్లపై పడడంతో అనారోగ్యానికి గురువుతున్నారని ఆరోపించారు. హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఇండ్లు నేలమట్టం కాకముందే చర్యలు తీసుకోవాలని కోరారు.

## శిక్షణ తరగతులు

గోదావరిఖని, ఫిబ్రవరి 8: సింగరేణి సామాజిక బాధ్యత స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువతకు ఓసీపీల్లో భారీ యంత్రాలు, వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను స్థానిక జేఎల్‌ఎన్ స్టేడియంలో జీఎం చింతల శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు.నిరుద్యోగ యువతకు ఉపాధి జీవనోపాధి కల్పించేందుకు సింగరేణి సీఎస్సార్ నిధుల ద్వారా వివిధ ఏరియాల నుంచి ఎంపికైన వారికి టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 55 మందిని శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి 18 రోజులు ఎంవీటీసీలో ప్రాథమిక శిక్షణ ఇచ్చామని తెలిపారు. తదుపరి వోల్వో డంప్ ట్రిక్ మీద 12 రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ ఆరెల్లి పోచం, సీఎంవోఏఐ అధ్యక్షుడు మల్లేశ్, ఎస్వోటు జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఇంజినీర్ రామ్మూర్తి, టీటీసీ డీజీఎం వెంకటరమణ, వోల్వో కంపెనీ స్కిల్ డీఎం హరిబాబు, సారంగపాణి ఉన్నారు.

## అక్రమ వెంచర్లపై కొరఢా

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 8: పెద్దపల్లి మండలం చీకురాయి శివారులో అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్లపై అధికారులు కొరఢా ఝులిపించారు. హద్దురాళ్లను తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వెంచర్లలో పంచాయతీ కార్యాదర్శి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## సన్మానం

ముత్తారం, ఫిబ్రవరి 8: ఇటీవల పదవీ కాలం ముగిసిన సర్పంచ్‌లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్‌లు నూనె కుమార్, వేల్పూరి సంపత్ రావు, సిరికొండ బక్కారావు, గాదం స్రవంతి, తూటి రజిత, పర్శ లక్ష్మి, నెత్తెట్ల మహేందర్, ఎర్రం శారద, మేడగోని సతీశ్, తుంగాని సమ్మయ్య, ఉప్పు సుగుణను సత్కరించారు. పదవీ కాలంలో గ్రామాలకు వారు చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడ తహసీల్దార్ బండి రాజేశ్వరి,ఎంపీడీవో కలికోట శ్రీనివాస్, ఎంపీవో వేణుమాధవ్, నాయబ్ తహసీల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీటీసీలు పోతుపెద్ది కిషన్ రెడ్డి, బియ్యని శ్యామల, అల్లం తిరుపతి, రామగళ్ల పోసాని, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్స్ పొందిన విద్యార్థుతో అధ్యాపకులు

# ట్రినిటీలో జావా ఫండమెంటల్స్‌పై వర్క్‌షాపు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 8 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కాలేజీలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)సహకారంతో 'జావా ఫండమెంటల్స్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్'పై మూడు రోజుల వర్క్ షాపును గురువారం ప్రారంభించారు. టాస్క్ రీసోర్స్ పర్సన్ ప్రణయ్ విద్యార్థులకు జావా ఫండమెంటల్స్‌ను క్షుప్లంగా వివరించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణి గణేశ్ మాట్లాడుతూ.. కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు నైపుణ్య పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఇక్కడ సురేశ్, రాజిరెడ్డి, డాక్టర్ కౌసల్య, కృష్ణయ్య, స్వాతి, మధు శేఖర్, డాక్టర్ నటరాజన్, ప్రభాకర్ ఉన్నారు.

## నాగెపల్లిలో శిలాఫలకాలు తొలగించిన కాంగ్రెస్ నేతలు


ధ్వంసమైన శిలాఫలకానిన చూపుతున్న మాజీ సర్పంచ్

రామగిరి,ఫిబ్రవరి 8: తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రారంభించిన శిలాఫలకాలను కాంగ్రెస్ నాయకులు తొలగించారని నాగెపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు ఆరోపించారు. గురువారం నాగెపల్లిలో ఆయన మాట్లాడారు. శిలాఫలకాలను తొలగించడాన్ని ఖండించారు. బీఆర్‌ఎస్ హయాంలో డీఎంఎఫ్‌టీ, సీఎస్సార్, జడ్పీ, మండల, జీపీ నిధులతో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే చేపట్టి శిలాఫలకాలు ఏర్పాటు చేశామని వివరించారు. తాము నూతన జీపీకి శంకుస్థాపన చేశామనీ ఎంపీపీ, నాగెపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దౌర్జన్యాలు పెరుగుతాయని తాము గతంలో చెప్పామని, ఇప్పుడు ఆ పార్టీ నాయకులు చేసి చూపిస్తున్నారని విమర్శించారు. మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా గ్రామానికి నిధులు తీసుకవచ్చి గల్లీకో శిలాఫలకం పెట్టకున్నా తమకు అభ్యంతరం లేదన్నారు. కానీ గ్రామాల్లో అశాంతి వాతావరణం సృష్టించొద్దని కోరారు.

# కనకం రమణయ్యకు కళా గురువు అవార్డు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 8: గోదావరిఖనికి చెందిన సింగరేణి కార్మికుడు, జాతీయ స్థాయి జానపద గాయకుడు, గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్యను కళా గురువు అవార్డు వరించింది. ఈ మేరకు బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవా కళాబృందం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారిని రాష్ట్ర స్థాయి పురస్కారాలతో సత్కరించారు. ధూమ్‌ధామ్ కళాకారులు అంతడుపుల నాగరాజు, ఆట మల్లేశ్, సంస్థ అధ్యక్షుడు పులిపాక దేవేందర్ రమణయ్య


అవార్డు అందుకుంటున్న కనకం రమణయ్య

అవార్డు ప్రధానం చేశారు. ఈమేరకు గురువారం స్థానిక కళాకారులు అభినందించారు.

## సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం

ముత్తారం, ఫిబ్రవరి 8: ముత్తారం సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డిలపై గురువారం అవిశ్వాసం కోరుతూ సహకార సంఘం సబ్ రిజిస్ట్రార్ రామ్మోహన్ కు 9 మంది డైరెక్టర్లు నోటీసులు అందజేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీలు చొప్పరి సదానందం, నాగినేని జగన్ మోహన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, విండో డైరెక్టర్లు ఉన్నారు.

## ఐటీఐ కాలేజీలో 13న జాబ్ మేళా

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 8 :జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పెద్దపల్లి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13న పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి వై. తిరుపతిరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 నుంచి 32ఏళ్ల లోపు ఉన్న డిగ్రీ లేదా ఎంబీఏ అర్హత గల యువకులు హాజరుకావాలని కోరారు. ఎంపికైన వారు జిల్లా పరిధిలో పని చేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 8985336947, 9502642441లో సంప్రదించాలని సూచించారు.

## 'గాయత్రి'లో ఫేర్‌వెల్ హంగామా


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 8: పెద్దపల్లి గాయత్రి జూనియర్ కాలేజీలో గురువారం ఫేర్‌వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెకండ్ ఇయర్ స్టూడెంట్స్‌కు ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలతో హోరెత్తించారు. అంతకుముందు వేడుకలను విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాళ్లు సురేశ్, వెంకట్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## అనుక్షణం భద్రతతో పని చేయాలి

రామగిరి,ఫిబ్రవరి 8: గనుల్లో విధులు నిర్వహించే సమయలో భద్రతతో పని చేస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సేఫ్టీ జీఎం గురువయ్య సూచించారు. జీఎం కార్యాలయంలో గురువారం ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు అధికారులతో సమావేశమై భద్రతపై సమీక్షించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## హెల్మెట్ ధారణపై అవగాహన

ధర్మారం,ఫిబ్రవరి8: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ధర్మారం పోలీస్ శాఖ అధ్వర్యంలో గురువారం ఎర్రగుంటపల్లిలో వాహనదారులకు హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. ఎస్ఐ-2 అశ్విని ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్‌లు ధరించాలని సూచించారు. ఇక్కడ పీసీలు సతీశ్, మధుసూదన్‌రెడ్డి, రజినీకాంత్ ఉన్నారు.

## విహార యాత్రకు విద్యార్థులు

కమాన్‌పూర్, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను విహార యాత్రకు తీసుకవెళ్లారు. వరంగల్ జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సు, ఖిల్లా వరంగల్, జూ పార్కు, వేయి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయం తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించినట్లు ఎంఈవో సంపత్ రావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, సుధాకర్, రాంబాబు, రమేశ్, మల్లేశ్వరరావు, సతీశ్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోండి

కమాన్‌పూర్, ఫిబ్రవరి 8: ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక కళా మండలి కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించారు. మండలంలోని పేరపల్లిలో కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారులు జనగామ నర్సయ్య, ఇ.పద్మ, వెంకన్న, మల్లేశ్, రమ, రాజన్న, శ్రావణ్, రేణుక, శ్రీవల్లి తదితరులున్నారు

## 16న భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 8 : కేంద్రంలోని మోదీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న తలపెట్టిన భారత్ బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వైవీ రావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ భవన్‌లో గురువారం ఆయన మాట్లాడారు. కేంద్రం సింగరేణిలోని బొగ్గు పరిశ్రమలను నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతున్నాదని ఆరోపించారు. సమావేశంలో నాయకులు ఎల్. ప్రకాశ్, కే రాజరత్నం, జిగురు రవీందర్, బీ అన్నారావు, ఎంఆర్‌సీ రెడ్డి, డీటీ రావు, జూపాక రాంచందర్, సంపత్, మల్లేశ్, శ్రీనివాస్, అనిల్ కుమార్, సంపత్ రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

## 11న పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక

కోల్‌సిటీ, ఫిబ్రవరి 8: పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 11న పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశం తెలిపారు. వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ సమీపంలో గల సీ అండ్ డీ అసోసియేషన్ ఫంక్షన్ హాలులో జరిగే పద్మశాలీ వధూవరుల పరిచయ వేదికకు రాష్ట్రంలోని పద్మశాలీ అమ్మాయిలు, అబ్బాయిలు తమ బయోడేటాతో హాజరు కావాలని పేర్కొన్నారు. వివరాలకు 9704360704లో సంప్రదించాలని కోరారు. కులస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రమోషన్ పాలసీలు అమలు చేయాలి

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 8 : సింగరేణిలో పని చేస్తున్న అండర్ మేనేజర్లు, సంక్షేమాధికారులకు ప్రమోషన్ పాలసీలు అమలు చేయాలని అధికారుల సంఘం అధ్యక్షుడు సుంకరి మధుసూదన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. అండర్ మేనేజర్లు, సంక్షేమాధికారుల సమస్యలను విన్నవించారు.

## విద్యుత్ సిబ్బందికి వివరాలు ఇవ్వండి..

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 8 : గృహజ్యోతి పథకం కోసం వివరాల సేకరణకు ఇంటింటికీ వచ్చే విద్యుత్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని పెద్దపల్లి పర్యవేక్షక ఇంజినీర్ బొంకూరి సుదర్శన్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. వినియోగదారు లు ప్రజాపాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లు ఇవ్వాలని కోరారు. ఇండ్ల వద్ద అందుబాటులో లేనివారు మీటర్లకు అతికించాలని సూచించారు.

## ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 8: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో మేడి రమేశ్‌కు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారు జామున రమేశ్ గుడిసెకు నిప్పంటుకున్నది. ఈ ప్రమాదంలో గుడిసెతో పాటు, పక్కనే ఉన్న 150 గడ్డికట్టలు కాలిపోయాయి.న్నోఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి.

## కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 8: ప్రభుత్వ భూమిని తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలతో కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పందిల్ల గ్రామస్తులు దాసరి రమేశ్, చిలుముల పైడయ్య అధికారులను కోరారు. గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. గ్రామానికి చెందిన కౌంజు కుమారస్వామి సర్వే నంబర్ 805లోని నాలుగెకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిని పట్టా చేయించుకున్నాడని ఆరోపించారు. అధికారులు విచారణ చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.